ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



కుమరం భీం

జిల్లా వార్తలు

8

బుధవారం 17 జనవరి 2024

యువత క్రీడల్లో రాణించాలి

రెబ్బెన, జనవరి 16: యువత క్రీడల్లో రాణించాలని సర్పంచ్ సుమలత శ్రీధర్‌రెడి అన్నారు. మండల స్థాయి కబడ్డీ పోటీల ముగింపు సందర్భంగా మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. క్రీడలవల్ల శారీరక దారుఢ్యత పెరుగుతుందన్నారు. ఎస్సై చంద్రశేఖర్ మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఉల్లాసం పెరుగుతుందన్నారు. అనంతరం గెలుపొందిన నర్సాపూర్ జట్టుకు ప్రథమ బహమతి, ద్వితీయ స్థానంలో నిలిచిన పెర్కపల్లి జట్టుకు బహుమతులను అందజేశారు. సమావేశంలో రెఫరీలు శివాజీ, నరేష్, రాజేష్, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు. గోలేటి యూత్, క్రీడా అభిమానుల సహకారంతో పోటీలు నిర్వహించారు.

వన్యప్రాణుల రక్షణ అందరి బాధ్యత

● ఎఫ్ఆర్వో అప్పలకొండ



మాట్లాడుతున్న ఎఫ్ఎస్‌వో సాయిచరణ్

వాంకిడి, జనవరి 16: వన్యప్రాణులను రంక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఎఫ్ఆర్వో అప్పలకొండ అన్నారు. మండలంలోని సర్కెపల్లి, లక్ష్మీపూర్, నవేగాం గ్రామాల్లో మంగళవారం వన్యప్రాణుల సంరక్షణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటవి ప్రాంతంలో వన్యప్రాణులను వేటాడినా, హానికలిగించినా, వాటిని హతమార్చేందుకు ఉచ్చులు బిగించినా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. పులి ఎద్దుపై దాడి చేస్తే తక్షణ సహాయంగా రూ. 5వేలు అందించి మిగతా ఆర్థిక సహాయాన్ని 10 రోజుల్లో అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. పులిదాడిలో పశువులు చనిపోయినా, గాయపడ్డా నష్టపరిహారం చెల్లిస్తామని వివరించారు. ఎవరికైనా పెద్ద పులి అడుగులు కనిపిస్తే వెంటనే అటవిశాఖ అధికారులకు సమాచారం అందించాలన్నారు. పర్యావరణ పరిరక్షణకు చెట్లు ఎంతో అవసరమని ప్రజలు ఎవరు అడవులను నరకవద్దని సూచించారు. ఇటీవల పులి దాడిలో మర ణించిన ఆవు యజమాని కొమురం భీంరావుకు తక్షణ సాయాం కిందా రూ. 5వేలు అందజేశారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎఫ్ఆర్వో సరోజనాణి, ఎఫ్ఎస్‌వో లు అతారుద్దీన్, లక్ష్మణ్, సత్యనారాయణ ఎఫ్‌బీవో భగవంత్‌రావు, రాంమూర్తి, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఆసిఫాబాద్ రూరల్: వన్యప్రాణుల సంరక్షణ మనందరి బాధ్యత అని చిర్రకుంట ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ సాయిచరణ్ అన్నారు. మంగళవారం శాకన్‌గొంది గ్రామ పంచాయతీ పరిధిలోని పలు గ్రామాల్లో సర్పంచ్‌ల సమక్షంలో గ్రామస్థులకు అవగాహన కల్పించారు. ఎఫ్ఆర్వో అప్పలకొండ ఆదేశాల మేరకు గ్రామాల్లో అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో బీట్ అధికారి శ్రీనివాస్, సర్పంచ్‌లు గ్రామస్థులు పాల్గొన్నారు.

ముగిసిన రాష్ట్ర స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలు

ఆసిఫాబాద్ రూరల్, జనవరి 16: జిల్లా కేంద్రంలోని గిరిజన ఆశ్రమ ఆదర్శ క్రీడా బాలికల పాఠశాలలో రెండు రోజులుగా కొనసాగుతున్న 45వ తెలంగాణ రాష్ట్ర స్థాయి అండర్-19 బాలికల హ్యాండ్‌బాల్ పోటీలు మంగళవారం ముగిశాయి. ఈ పోటీల్లో రంగారెడ్డి జట్టు ప్రథమ స్థానంలో నిలిచింది. రాష్ట్ర హ్యాండ్ బాల్ సంఘం ప్రధాన కార్యదర్శి పవన్‌కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి రమేశ్, ప్రధానోపాధ్యాయుడు కృష్ణారావు విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. విజేతలకు హ్యాండ్‌బాల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గోనె శ్యాంసుందర్‌రావు, జిల్లా గిరిజన సంక్షేమ శాఖాధికారి రమాదేవి, మీనారెడ్డి, జీసీడీవో శకుంతల, ఏసీఎంవో ఉద్ధవ్ అభినందించారు. కార్యక్రమంలో జిల్లాల కార్యదర్శులు లక్ష్మణ్, శంకర్, తిరుమల్, దీపక్ ప్రసాద్, ఇంద్రసేనరెడ్డి, రాకేష్, విష్ణుకాంత్, అరవింద్, సుధీర్, తిరుమల్, మీనా, పదద్మిని, పీడీ సదానందం, పీఈటీలు కళ్యాణ్, సాయి, రమేశ్, సంతోష్ పాల్గొన్నారు.

వీఆర్‌ఏల నిరీక్షణకు తెర

● ఎంప్లాయిస్ ఐడీ కేటాయింపునకు ప్రభుత్వం ఉత్తర్వులు

● ఐఎఫ్‌ఎంఐఎస్ పోర్టల్‌లో వివరాలు నమోదు చేస్తున్న ట్రెజరీ సిబ్బంది

● జిల్లాలో 217 మంది ఉద్యోగులకు ప్రయోజనం



సమ్మె చేస్తున్న వీఆర్‌ఏలు(ఫైల్)

ఆసిఫాబాద్‌రూరల్, జనవరి 16: వివిధ శాఖల్లో సర్దుబాటు చేసిన పూర్వ వీఆర్‌ఏల నిరీక్షణ ఎట్టకేలకు ఫలించింది. గత ఐదు నెలలుగా వేతనాలు అందక ఇబ్బం దులు ఎదుర్కొంటున్న వీరికి ఎంప్లాయిస్ ఐడీలు కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

ఐడీ లేక ఇబ్బందులు..

గత ప్రభుత్వ హయంలో జిల్లాలో 217 మంది పూర్వ వీఆర్‌ఏలకు పదోన్నతులు ఇచ్చారు. వీఆర్‌ఏలను వివిధ శాఖల్లో విలీనం చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసినప్పటికీ వారికి పేస్కేలు అమలుకు సంబంధించిన ఆదేశాలను విడుదల చేయలేదు. దీంతో వివిధ శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు ఎంప్లాయిస్ ఐడీ జారీ చేయలేదు. ఉద్యోగ గుర్తింపు కార్డు ఆధారంగానే ఆర్థికశాఖ ద్వారా ఉద్యోగులకు వారి ఖాతాల్లో వేతనాలు జమ అవుతాయి. ఎంప్లాయిస్ ఐడీ కేటాయించడంలో ప్రభుత్వ నిర్లక్ష్యవైఖరి కారణంగా వేతనాలు అందడం లేదని వీఆర్‌ఏలు ఆవేదన చెందారు. వీఆర్‌ఏలను విలీనం చేసిన సమయంలో సరైన విధివిధానాలను రూపొందించక పోవడంతో ఉద్యోగుల పరిస్థితి అయోమయంగా మారింది.

ఐదు నెలలు గడిచినా..

గత ప్రభుత్వ హయంలో పూర్వ వీఆర్‌ఏలకు పదోన్నతులు ఇచ్చారు. వీరిని రెవెన్యూ, ఇరిగేషన్, మిషన్ భగీరథ, ఇంటర్మీడియట్, రవాణ తదితర శాఖలో సర్దుబాటు చేశారు. మరికొందరిని అర్హతలు బట్టి పదోన్నతులు కల్పించారు. ఈ ప్రక్రియ జరిగి ఐదు నెలలు గడిచింది. వీరు పని చేసే కార్యాలయాల్లో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన రిజిస్టరులోనే సంతకం చేస్తున్నారు. కానీ వేతనాలు అందడంలేదు. వీరి కష్టాలను గుర్తించిన నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల ఎంప్లాయి ఐడీలు కేటాయిం చాలని ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు పూర్వ వీఆర్‌ఏల వివరాలను జిల్లా ట్రెజరీ కార్యాలయంలో ఐఎఫ్‌ఎంఐఎస్ (ఇంటిగ్రేటెడ్ ఫైనాన్స్ మేనేజ్‌మెంట్ అండ్ ఇన్‌ఫర్మేషన్ సిస్టం) పోర్టల్‌లో నమోదు చేయగానే ఐడీ జనరేట్ అవుతోంది. దీన్ని ప్రింట్ తీసి ఉద్యోగులకు ఇస్తున్నారు. ఇప్పటి వరకు 217 మంది వివరాలు ఆన్‌లైన్ చేశారు.

ఐడీల కేటాయింపు అభినందనీయం..

సెండె విజయ్‌కుమార్,

వీఆర్‌ఏల సంఘం మాజీ నాయకుడు



ప్రభుత్వం వీఆర్‌ఏలకు ఎంప్లాయి ఐడీ కేటాయించడం అభినందనీయం. సర్కార్ కనికరించి పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే విడుదల చేయాలి. సమ్మె కాలానికి సంబంధించిన 80 రోజుల వేతనాలను సైతం చెల్లించాలి.

ఆదేశాలు అందాయి: రాజేశ్వర్, డీటీవో



పూర్వ వీఆర్‌ఏలకు ఎంప్లాయి ఐడీ జారీ చేయడానికి ప్రభుత్వం నుంచి ఆదేశాలు వచ్చాయి. వివిధ మండలా ల్లో పని చేస్తున్న పూర్వ వీఆర్‌ఏలు దరఖాస్తులను తీసు కువస్తున్నారు. వాటిని ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నాం.

పులుల మృతి కేసులో ముగ్గురు అటవీశాఖ అధికారులపై వేటు

కాగజ్‌నగర్, జనవరి 16: కుమరం భీం జిల్లా కాగజ్‌నగర్ దరిగాం అటవీ ప్రాంతంలో విష హారంతో మృతి చెందిన పులుల ఘటనలో ముగ్గురు అటవీశాఖ అధికారులపై వేటు పడింది. ఎఫ్‌డీవో వేణుబాబు, ఎఫ్ఆర్వో వేణుగోపాల్, ఎఫ్ఎస్‌వో పోశెట్టిలపై వేటు పడింది. ఈ మేరకు రాష్ట్ర పీసీసీఎఫ్ నుంచి ఉత్తర్వులు వెలువపడ్డాయి.

ముగిసిన కబడ్డీ పోటీలు

కెరమెరి, జనవరి 16: మండలంలోని సాకడ గ్రామంలో పెందూర్ జంగు పటేల్ జ్ఞాపకార్థం నిర్వహిస్తున్న కబడ్డీ పోటీలు బుధవారం ముగిశాయి. ఈ పోటీల్లో నిశాని జట్టు, ద్వితీయ బహుమతి ఆదివాసగర్ జట్టు గెలుపొందింది. తృతీయ బహుమతి సుర్ధాపూర్ జట్టు కైవసం చేసుకుంది. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

రేపు స్థాయీ సంఘ సమావేశాలు

ఆసిఫాబాద్ రూరల్, జనవరి 16: జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ కార్యాలయం భవనంలో గురువారం స్థాయీ సంఘసమావేశం నిర్వహిస్తున్నట్లు జడ్పీ సీఈవో రత్నమాల మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి సభ్యులు, అధికారులు తమ వాఖల ప్రగతి నివేదికలతో సకాలంలో హాజరు కావాలని కోరారు.

ఆన్‌లైన్ కేంద్రం ఏర్పాటు చేయాలి

ఆసిఫాబాద్ రూరల్, జనవరి 16: భవన నిర్మాణ కార్మికుల జాబ్ కార్డు కోసం ప్రతి మండల కేంద్రంలో ఆన్‌లైన్ సెంటర్ ఏర్పాటు చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాజేందర్ కోరారు. ఈ సందర్భంగా మంగళవారం కలెక్టర్ హేమంత్‌బోర్కడే కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

వాలీబాల్ పోటీలు ప్రారంభం

చింతలమానేపల్లి, జనవవరి 16: మండలంలోని బాబాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో వాలీబాల్ పోటీలు సోమవారం ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నానయ్య, ఎంపీటీసీ రోజ, సర్పంచ్ లక్ష్మీ, ఉప సర్పంచ్ కోటేష్ ప్రారంభించారు. యువత క్రీడలపై దృష్టి సారించానలి కోరారు. కార్యక్ర మంలో నాయకులు సుధాకర్, సత్తయ్య, రామయ్య, శ్యాంలాల్, విఘ్నేష్, శివ,రాజు, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

క్రీడా స్ఫూర్తిని అలవర్చుకోవాలి

పెంచికలపేట, జనవరి 16: యువకులు క్రీడా స్ఫూర్తిని అలవర్చుకోవాలని ఎస్సై కొమురయ్య అన్నారు. మండలంలోని మురళీగూడ గ్రామంలో మంగళవారం పాల్వాయి పురుషోత్తమరావు స్మారక వాలీబాల్ పోటీలు సర్పంచ్ ఈశ్వరిబాయితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత యువ త చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు మధుకర్, నగేష్, భాస్కర్, ప్రభాకర్, సంతోష్, శ్రీనివాస్, ప్రభాకర్, వైకుంఠం, శంకర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సంక్రాంతి వేడుకలు



ఆసిఫాబాద్‌లో ఎడ్లబండ్ల పోటీలను ప్రారంభిస్తున్న ఎంపీపీ మల్లికార్జున్

ఆసిఫాబాద్ రూరల్, జనవరి 16: జిల్లా వ్యాప్తంగా సోమవారం సంక్రాంతి పండుగను ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఆసిఫాబాద్ మండలంలోని బాబాపూర్ గ్రామంలో ఎడ్లబండి పోటీలను ఎంపీపీ అరిగెల మల్లికార్జున్ సమక్షంలో నిర్వహించారు. ఈ పోటీల్లో గ్రామస్థులలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. హోరాహోరీగా జరిగిన పోటీల్లో మొదటి బహుమతి రెండు వేలు, దిత్వీయ బహుమతి వెయ్యి రూపాయల అందజేశారు. ఈదులవాడ గ్రామంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సహకార ఛైర్మన్ అలీబీన్ అహ్మద్, సర్పంచ్ వరలక్ష్మీ, గ్రామపెద్దలు కిషన్, గణపతి, రాజన్న, పెంటయ్య, రాజు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

కాగజ్‌నగర్: కాగజ్‌నగర్ పట్టణం, మండలంలో సోమవారం సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు తమ ఇంటి ముందు రంగులతో అలంకరించారు. కాగా కాగజ్‌నగర్ సర్‌సిల్క్ సనెక్స్ టైలర్ సింగం శ్రీనివాస్-ఉమా దంపతుల కుమార్తె సాధిక సంక్రాంతి సందర్భంగా తన ఇంటి ముందు సీతారాముల దేవతామూర్తులను తలపించేలా వేసిన ముగ్గును పలువురు ఆసక్తిగా తిలకించారు.

వాంకిడి: సంక్రాంతి పండుగను మండలంలో ప్రజలు ఘణంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా మహిళలు ఇళ్ళ ముందు రంగు రంగుల ముగ్గులు వేసి గొబ్బెమ్మలను పెట్టి ఇంటిముంగిళ్ళను హరివిల్లులుగా చేశారు. ప్రత్యేక నోములు నిర్వహించారు.

సిర్పూర్(యు): మండల ప్రజలు సోమవారం సంక్రాంతి పండుగను ఘనంగా జరుపుకు న్నారు. మహిళలు ఇళ్ల ముందు ముగ్గులు వేసి అలరించారు. పిల్లలు,పెద్దలు పంతంగులు ఎగుర వేస్తూ సందడి చేశారు.

కెరమెరి: మండలవ్యాప్తంగా సోమవారం సంక్రాంతి పండగను ఘనంగా జరుపుకున్నారు. మహిళలు ఇళ్ల ముందు ముగ్గులు వేసి ఇంటి లోగిల్లను ప్రత్యేకంగా అలంకరించారు. పిల్లలు గాలిపటాలను ఎగరవేశారు.

బెజ్జూరు: మండలంలోని సోమవారం సంక్రాంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. చిన్నారులు ఆనందోత్సాహాల మధ్య పతంగులు ఎగురవేశారు. మహిళలు నోములు నోచుకుని వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు.

చింతలమానేపల్లి: మండల వ్యాప్తంగా సంక్రాంతి వేడుకలను మండల ప్రజ లు ఘనంగా జరుపుకున్నారు. మహిళలు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపేలా ముగ్గులు వేశారు.

పెంచికలపేట: మండల వ్యాప్తంగా సంక్రాంతి వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. భక్తులు ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు.

దహెగాం: మండల వ్యాప్తంగా సంక్రాంతి వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. లగ్గాం గ్రామంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు ఎస్సై సనత్‌కుమార్, సర్పంచ్ అనూష బహుమతులు ప్రదానం చేశారు.

యువత క్రీడలపై దృష్టి సారించాలి



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎమ్మెల్యే

జైనూర్, జనవరి 16: యువత చదువుతో పాటు క్రీడలపై దృష్టి సారించాలని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి పిలుపునిచ్చారు. మండలంలోని ఉషాగాంలో గణేశ్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కబడ్డీ పోటీలను సోమవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోవ లక్ష్మి, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కులకు నిర్వాహకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో క్రీడా పోటీలు నిర్వహించడం వల్ల యువతలో నైపుణ్యం బయటపడుతుందన్నారు. క్రీడలతో స్నేహసంబం దాలు మెరుగుపడుతాయని తెలిపారు. అనంతరం గ్రామస్థులు వారిని సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ కుంర తిరుమల, సహకార ఛైర్మన్ కొడప హన్నుపటేల్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ కనక యాదవ్‌రావ్, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడుమడావి భీంరావ్, సర్పంచ్ ఉయిక రమాకాంత్, ఎంపీటీసీలు కుంర భగ్వంత్‌రావ్, జుగాదిరావ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు ఇంతీయాజ్‌లాల, సర్పంచులు మేస్రాం పార్వతీబాయి, జాదవ్ ధురిబాయి, మేస్రాం గోవింద్‌రావ్, కోట్నాక మోతుబాయి, ఆత్రం గిరిజబాయి, కనక ప్రతిభ, కుంర శాంరావ్, మేస్రాం రాహుల్, గ్రామ పటేల్ పెందుర్ అమృత్‌రావ్, యూత్ సభ్యులు దుర్వ నగేష్, సీతారాం, వీరేష్, జంగు తదితరులు పాల్గొన్నారు

కోడి పందేలు నిర్వహిస్తున్న 14 మంది అరెస్టు

చింతలమానేపల్లి, జనవరి 16: మండలంలోని దిందా, ఆడిపల్లి గ్రామాల్లో కోడి పందేలు నిర్వహిస్తున్నారన్న మందస్తు సమాచారం మేరకు సోమవారం ఎస్సై సురేష్ దాడులు నిర్వహించి 14 మందిని అరెస్టు చేశారు. ఈ మేరకు ఐదు కోడి పుంజులు పట్టుకుని, 3,000 రూపాయలు స్వాధీన పరుచుకున్నారు. దిందా గ్రామంలో ఐదుగురిపై, ఆడిపల్లిలో తొమ్మిది మందిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై సురేష్ తెలిపారు.

మద్యం, గుడుంబా విక్రయాలను అరికట్టాలి

బెజ్జూరు, జనవరి 16: బెజ్జూరు మండలంలోని మర్తిడి గ్రామ పంచాయతీలోని గ్రామాల్లో గుడుంబా, మద్యం నిషేధించాలని కోరుతూ సోమవారం మహిళలు ఎస్సై విక్రంకు వినతి పత్రం అందజేవారు. గ్రామాల్లో బెల్టు షాపులు, గుడుంబా విక్రయాల వల్ల కుటుంబాలు చిన్నాభిన్నం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలోని మద్యానికి బానిసై కుటుంబాల్లో గొడవ జరుగుతున్నాయని చెప్పారు. అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

పకడ్బందీగా ఓటరు జాబితా

- సమీక్షా సమావేశంలో కలెక్టర్ హేమంత్ బోర్కడే



మాట్లాడుతున్న కలెక్టర్ హేమంత్ బోర్కడే

ఆసిఫాబాద్ రూరల్, జనవరి 16: ఓటరు జాబితా పకడ్బందీగా రూపొందించేందుకు రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని కలెక్టర్ హేమంత్ బోర్కడే అన్నారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో మంగళవారం అదనపు కలెక్టర్ దాసరి వేణు, ఆర్డీవో సురేష్‌తో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటరు జాబితా రూపకల్పనపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించడంలో రాజకీయ పార్టీల పాత్ర కీలకమైనదని అన్నారు. జిల్లాలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరు జాబితాలో తమ వివరాలను నమోదు చేసుకునే విధంగా రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు. ఓటరు జాబితాలో పర్లు, చిరునామా ఇతర వివరాలు సవరణ కోరకు బూత్‌స్థాయి అధికారుల ద్వారా దరఖాస్తు చేసుకునే వవిధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. మరణించిన వారి వివరాలు జాబితా నుంచి తొలగించేందుకు భారత ఎన్నికల సంఘం నిబంధనల మేరకు నోటీసుల ప్రక్రియ పూర్తి చేసి తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని తెలి పారు. ఈ నెల 20, 21 తేదీల్లో జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో ప్రత్యేక ఓటరు నమోదు శిబిరాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు. పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా ఓటర్లకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా సహాయక పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

జన్‌మన్ పథకం ద్వారా గిరిజనులకు చేయూత

ఆసిఫాబాద్‌రూరల్, జనవరి 16: కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా అమలు చేస్తున్న ప్రధాన మంత్రి జనజాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్ (జన్‌మన్) పథకం ద్వారా గిరిజనుల అభివృద్ధికి కృషి చేయనున్నామని కలెక్టర్ హేమంత్ బోర్కడే అన్నారు. సోమవారం ప్రధాని చేతుల మీదుగా కార్యక్రమం ప్రారంభించిన అనంతరం కలెక్టర్ మాట్లాడారు. గిరిజనుల అభివృద్ధి కోసం రూ.24 వేల కోట్లతో ప్రధాన మంత్రి జన్‌మన్ కార్యక్రమం రూపొందించారని చెప్పారు. దేశంలోని 15 రాష్ట్రాలలో గల 22 వేల గ్రామాలను గుర్తించి 39 లక్షల గిరిజన కుటుంబాలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కార్యాచరణ రూపొందించారని వివరించారు. పక్కా ఇళ్ల నిర్మాణం కోసం లక్ష మంది లబ్ధిదారులకు వారి బ్యాంకు ఖాతాల్లోకి నేరుగా అవసరమైన డబ్బులు జమ చేయనున్నట్లు తెలిపారు. వెయ్యి కిలో మీటర్ల రోడల నిర్మాణం, 27 వేల ఇళ్లకు నల్లా కనెక్షన్, 503 గ్రామాలకు మొబైల్ టవర్స్, 3000 గ్రామాలకు విద్యుత్ కనెక్షన్‌లు, 5 లక్షల విలువగల ఉచిత వైద్య సదుపాయం కోసం ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డులను గిరిజన ఆదివాసీలకు అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాష్ట్రంలో 468 గ్రామాలను గుర్తించి అందులో 55 వేల మంది గిరిజనులకు ఈ కార్యక్రమం ద్వారా లబ్ధి చేకూర్చనున్నట్లు వివరించారు. గిరిజనుల ఆర్థిక అభివృద్ధి కోసం ప్రత్యేక జాబ్ మేళాలు నిర్వహించి, అర్హతల మేరకు ఉద్యోగ అవకావాలు కల్పించనున్నామని వివరించారు. 49 గ్రామాలకు సురక్షిత మైన నీరు, గృహ నిర్మాణం, స్వచ్ఛమైన తాగునీరు, పారిశుధ్యం, మెరుగైన విద్య, ఆరోగ్య, పోషక ఆహారం, విద్యుత్, రహదారులు, టెలికాం కనెక్టివిటి వంటి ప్రాథమిక సౌకర్యలు కల్పించనున్నామని తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దీపక్ తివారి, దాసరి వేణు పాల్గొన్నారు.

బావిలో పడి ఒకరి మృతి

సిర్పూర్(యు), జనవరి 16: మండలంలోని నేట్నూర్ గ్రామ పంచాయతీ పరిధిలో గల కోడ్డిగూడ గ్రామానికి చేందిన మడావి శ్రీరాం((38) అనే వ్యక్తి సోమవారం ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెందాడు. హెడ్ కానిస్టేబుల్ రవికుమార్ తెలిపిన వివరాల ప్రకారం. మడావి శ్రీరాం ఆదివారం సాయంత్రం తన చేను వద్ద ఉన్న ఎద్దులకు నీరు పెట్టేందుకు వెళ్లాడు. రాత్రి సమయంలో శ్రీరాం తమ్ముడు గోపాల్ బావి సమీపంలో తన అన్నకు సంబంధించిన ఎద్దులు విడిచిపెట్టి ఉండడం గమనించాడు. బావి వద్దకు వెళ్లి చూడగ అక్కడ చెప్పు పడి ఉంది. కుటుంబ సభ్యులను శ్రీరాం ఇంటికి వచ్చాడా అన్ని ప్రశ్నించగా రాలేదని చెప్పారు. కాగా రాత్రి చీకటి పడడంతో బావిలో గాలించలేకపోయారు. సోమవారం ఉదయం గ్రామస్థులతో కలిసి బావిలో గాలించగా మృతదేహం లభ్యమైంది. శ్రీరాం తమ్ముడు మడావి గోపాల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

ఏఐటీయూసీ డైరీ ఆవిష్కరణ

రెబ్బెన, జనవరి 16: ఏఐటీయూసీ సంఘానికి చెందిన డైరీన మంగళవారం బెల్లంపల్లి ఏరియా కార్యాలయంలో జీఎం రవి ప్రసాద్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్, వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి నర్సయ్య, కోల్ ట్రాన్స్‌పోర్టు గోలేటి బ్రాంచీ అధ్యక్షులు అరికల్ల స్వామి తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరానికి స్పందన

జైనూర్, జవనరి16: మండలంలోని అడ్డెసర్, గుస్సిగూ డ తదితర గ్రామాల్లో మంగళవారం నిర్వహించిన వైద్య శిబిరానికి స్పందన లభించింది. ఈ సందర్భంగా 74 మంది రోగులకు రక్త పరీక్షలు నిర్వహించి మందులు పంపిణి చేశామని వైద్యాధికారి జితేందర్‌రెడ్డి తెలిపారు.



'చలో హైదరాబాద్'కు తరలిరావాలి

శ్రీరాంపూర్, జనవరి 16: సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల సమస్యల పరిష్కారానికి ఈ నెల 19న చేపట్టనున్న చలో హైదరాబాద్ కార్యక్రమానికి తరలిరావాలని సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం(ఎస్‌సీకేఎస్-సీఐటీయూ) రాష్ట్ర అధ్యక్షుడు దూలం శ్రీనివాస్ మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. గతంలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వం జీవోలను విడుదల చేసినా వాటిని గెజిట్ చేయకపోవడంతో 73 షెడ్యూల్డ్ కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెరగలేదని చెప్పారు. నూతన ప్రభుత్వం జీవోలను గెజిట్ చేయాలని, వేతనాలు పెంచాలని కోరుతూ ఈ నెల 19న ఎస్‌సీకేఎస్ ఆధ్వర్యంలో ప్రజావాణిలో దరఖాస్తు చేయనున్నామని తెలిపారు. కాంట్రాక్టు కార్మికులు భారీగా తరలి వచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు.

రిటైర్డు కార్మికుల బకాయిలు వెంటనే చెల్లించాలి

మందమర్రి టౌన్, జనవరి 16: సింగరేణిలో ఉద్యోగ విరమణ పొందిన తమకు లాభాల వాటా, ఏరియర్స్, బోనస్ వెంటనే ఇప్పించేలా కృషి చేయాలని కోరుతూ మంగళవారం ఏఐటీయూసీ అధ్యక్షుడు సీతారామయ్యకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగ విరమణ పొందిన దాదాపు సంవత్సర కాలం గడుస్తున్నా తమకు రావాల్సిన బకాయిలు రాకపోవడం వల్ల ఆర్థిక ఇబ్బందులు పడుతున్నామన్నారు. ఇప్పటికైనా యాజమాన్యం ఇప్పించేలా చూడాలని కోరగా సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో వాసాల శంకర్, రేణికుంట్ల కొమురయ్య, రాంనరేందర్, కొమురయ్య, రాజయ్య పాల్గొన్నారు.

ఏఐటీయూసీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



రక్తదాతకు సర్టిఫికెట్ అందజేస్తున్న సీతారామయ్య

శ్రీరాంపూర్, జనవరి 16: జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో శ్రీరాంపూర్‌లో మంగళవారం రక్తదానం శిబిరం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వి సీతారామయ్య హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో తమ యూనియన్‌ను భారీ మెజార్టీతో గెలిపించడం ఆనందంగా ఉందన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారం, హక్కుల సాధనకు కృషి చేస్తూనే సామాజిక బాధ్యతగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. భవిష్యత్తులో అనేక సేవా కార్యక్రమాలు చేపడతామని ఆయన వివరించారు. ఏఐటీయూసీ నాయకులు, కార్మికులు భారీ ఎత్తున హాజరై రక్తదానం చేయగా, సీతారామయ్య వారికి ప్రశంసాపత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ఉప ప్రధాన కార్యదర్శులు కె. వీరభద్రయ్య, ముష్కె సమ్మయ్య, బ్రాంచ్ కార్యదర్శి ఎస్‌కె బాజీసైదా, ఉపాధ్యక్షుడు కొట్టె కిషన్ రావు, సహాయ కార్యదర్శి మోత్కూరి కొమురయ్య, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ బెల్లంపల్లి రీజియన్ కార్యదర్శి అఫ్రోజ్‌ఖాన్, నాయకులు చంద్రమోహన్, ప్రసాద్ రెడ్డి, మురళీచౌదరీ, నవీన్ రెడ్డి, నర్సింగరావు, వేణు పాల్గొన్నారు.

● పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలి

శ్రీరాంపూర్, జనవరి 16: పర్యావరణ రక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు వి సీతారామయ్య అన్నారు. సామాజిక కార్యకర్తలు రూపొందించిన సేవ్ సాయిల్ అనే పోస్టర్‌ను శ్రీరాంపూర్‌లో మంగళవారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. సామాజిక కార్యకర్తలు మట్టి రక్షణ కోసం పాటు పడుతూ భూమి సాంద్రత, వ్యవసాయం, పర్యావరణం గురించి ప్రజలకు వివరించి, భారీ ఎత్తున మొక్కలు నాటడం అభినందనీయమన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో మైనింగ్ స్టాఫ్ బెల్లంపల్లి రీజియన్ ఇన్‌చార్జి రాజేశ్వర్‌రావు, శ్రీరాంపూర్ ఇన్‌చార్జి మారేపల్లి బాపు, మందమర్రి ఇన్‌చార్జి గోపతి సత్యనారాయణ, ఆర్‌కె 7 మైనింగ్ పిట్ కార్యదర్శి రాజశేఖర్, కార్మికుడు, పర్యావరణ కార్యకర్త రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

శిథిలావస్థలో ఎంపీడీవో కార్యాలయం

● పెచ్చులూడుతున్న స్లాబ్ ● భయంభయంగా విధులు



పెచ్చులూడుతున్న స్లాబ్ పైభాగం, అగుపిస్తున్న ఇనుప చువ్వలు

జైపూర్, జనవరి 16: జైపూర్ ఎంపీడీవో కార్యాలయం శిథిలావస్థకు చేరుకొంది. భవనం నిర్మించి 20 సంవత్సరాలు కావస్తుండడంతో భవనం గోడలు బీటలు వారి స్లాబ్ పెచ్చులూడుతున్నాయి. కార్యాలయంలో విధులు నిర్వహించే అధికారులు, సిబ్బంది, ప్రజలు భవనం ఎప్పుడు కూలుతుందో తెలియక బిక్కుబిక్కుమంటున్నారు. గత ప్రభుత్వంలో నూతన భవనం నిర్మించాలని కోరినా నిధులు మంజూరు చేయలేదని అధికారులు, సిబ్బంది పేర్కొంటున్నారు. మండల కేంద్రంలోని ప్రైవేటు భవనంలోకి కార్యాలయం మార్చాలంటే అద్దె చెల్లించడం కష్టంగా ఉంటుందని, శిథిలావస్థలో ఉన్న భవనంలోనే విధులు నిర్వహిస్తున్నారు. భవనం బీటలు వారి స్లాబ్ పెచ్చులూడుతుండగా భవనం పైన ఉన్న వాటర్ ట్యాంకు నింపితే భవనం కూలిపోతుందోనని నీరు నింపడం మానేశామని సిబ్బంది పేర్కొంటున్నారు. దీంతో కాలకృత్యాలు తీర్చుకోవాలంటే బయటకు వెళ్లాల్సి వస్తుందని అధికారులు, సిబ్బంది పేర్కొంటున్నారు. మహిళ సిబ్బంది తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గతంలో ఇక్కడ పనిచేసిన ఎంపీవో సతీష్‌పై స్లాబ్ పెచ్చులు ఊడి పడడంతో తలకు గాయాలయ్యాయి. వర్షాకాలంలో స్లాబ్ నుంచి నీరు కారుతుంది. ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించాల్సిన ప్రజావాణిని కూడా భవనం సరిగ్గా లేకపోవడంతో తహసీల్దార్ కార్యాలయానికి మార్చారు. ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి భవనం మంజూరు చేయాలని అధికారులు, సిబ్బంది, ప్రజలు కోరుతున్నారు.


అందని పెట్టుబడి సాయం

- ఆందోళనలో అన్నదాతలు



సిద్ధం చేసిన నారుమళ్లు

రెబ్బెన, జనవరి 16: పంట పెట్టుబడుల కోసం రైతులు ఎవరిపై ఆధారపడకుండా గత ప్రభుత్వం రైతు బంధు పథకం ప్రవేశపెట్టింది. రెండు సీజన్లలో పంటల సాగుకు పెట్టుబడి సాయాన్ని అందించింది. ఇటీవల జరిగిన ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. కొత్త ప్రభుత్వం సైతం రైతులకు పెట్టుబడి సాయాన్ని అందించేందుకు నిర్ణయించి గత నెల 12 నుంచి రైతు బంధు డబ్బులను రైతుల ఖాతాల్లో జమ చేస్తోంది. కాగా ఇప్పటి వరకు చాలా మంది రైతులకు అందక పోవడంతో ఆందోళన చెందుతున్నారు. మండలంలోని 24 గ్రామ పంచాయతీల పరిధిలో రైతు బంధు అర్హులు12,676 మంది ఉన్నారు. వారికి ఎకరానికి రూ.5వేలు చొప్పున రూ.18.85 కోట్లు అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. వీరిలో 11,865 మంది రైతులు మాత్రమే బ్యాంకు ఖాతాల వివరాలను వ్యవసాయశాఖ అధికారులకు అందించారు. వాటిని అధికారులు పరిశీలించి 8,788 మంది రైతుల వివరాలను ట్రెజరీకి పంపించారు. వారికి రూ.7,87,78,218 చెల్లించాల్సి ఉంది. ఇప్పటి వరకు కేవలం 3,743 మంది రైతులకు రూ.1,71,15,965లను బ్యాంకు ఖాతాల్లో జమ చేశారు. మొదటి రోజు అర ఎకరం విస్తీర్ణం ఉన్న రైతులకు పెట్టుబడి సాయం అందించగా ఇప్పటి వరకు 1.5 ఎకరాల వరకు పెట్టుబడి సాయాన్ని ప్రభుత్వం అందించింది. ఇందులో 1.5 ఎకరం లోపు ఉన్న కొంత మంది రైతులకు నేటికి పెట్టుబడి సాయం అందలేదు. దీంతో రైతులు పెట్టుబడుల కోసం ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. మండలంలో యాసంగి పంటల సాగు పనులు ఊపందుకున్నాయి. యసంగిలో అత్యధికంగా 2,100 ఎకరాల వరకు వరి సాగు చేపడుతుండగా, ఇతర పంటలు మరో 500 ఎకరాల వరకు ఉండొచ్చని వ్యవసాయా శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. ఇప్పటికే బోరు మోటార్ల కింద వరి నాట్లు కొనసాగుతుండగా, కొంత మంది రైతులు నార్లు పోసుకొని చూస్తున్నారు. అయితే రైతు బంధు పంపిణీ ప్రక్రియ ప్రారంభించి నెల రోజులు గడుస్తున్నా కూడా నేటికి సాయం అందక పోవటంతో విత్తనాలు, ఎరువులు కోసం రైతులు వడ్డీ వ్యాపారుల వద్దకు అప్పు కోసం వెళ్లాల్సి వస్తోందని ఆవేదన చెందుతున్నారు. వరి నాట్లు, పొలంలో దుక్కి, దమ్ము చేసే ట్రాక్టర్ కిరాయిలు, కూలీలకు చెల్లింపుల వంటి ఖర్చులకు ఇబ్బందులు పడుతున్నారు.



నామినేటెడ్ పదవులపై ఆశలు

ప్రయత్నాలు మొదలుపెట్టిన ఆశావహులు

బెల్లంపల్లి, జనవరి 16: నామినేటెడ్ పదవులపై కాంగ్రెస్ పార్టీ నేతలు ఆశలు పెంచుకుంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన అనంతరం గత ప్రభుత్వ హయాంలో నియమించిన పదవులన్నింటిని రద్దు చేసింది. దీంతో జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీలోని ఆశావాహులు పదవుల కోసం ప్రయత్నాలు మొదలుపెట్టారు. ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్రంలోని నామినేటెడ్ పదవులను త్వరలో భర్తీ చేస్తామని, పార్టీలో ఎప్పటి నుంచో ఉన్న వారికి ప్రాధాన్యం ఇస్తామని పేర్కొన్నారు. జిల్లా, నియోజకవర్గ స్థాయిలోని వివిధ కమిటీ పదవులను భర్తీ చేసేందుకు కసరత్తు ప్రారంభించింది.

ఆశావాహుల ప్రయత్నాలు

నామినేటెడ్ పదవులపై కాంగ్రెస్ పార్టీలోని పలువురు నేతలు ఆశలు పెట్టుకున్నారు. జిల్లాలోని బెల్లంపల్లి, మంచిర్యాల, చెన్నూరు నియోజకవర్గాల్లో మార్కెట్ కమిటీ చైర్మన్లు, జిల్లా గ్రంథాలయాల చైర్మన్ పదవుల కోసం ఎవరికి వారే ముఖ్య నేతలను కలుస్తూ ప్రయత్నాలు మొదలు పెట్టారు. పలువురు నేతలు ఇప్పటికే ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలతో పదవుల కోసం ప్రయత్నాలు సాగిస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కొందరు నాయకులు ముందస్తుగానే మార్కెట్ కమిటీ చైర్మన్ ఇవ్వాలని ఎమ్మెల్యే అభ్యర్థులతో ఒప్పందం కుదుర్చుకుని కాంగ్రెస్ పార్టీ గెలుపునకు పనిచేశారు. పార్టీ గెలుపునకు పనిచేసిన ముఖ్య నేతలు నామినేటెడ్ పదవుల కోసం ముందు వరుసలో ఉన్నారు. నియోజకవర్గ స్థాయి నామినేటెడ్ పదవుల కోసం ఆయా మండలాలకు చెందిన లీడర్లు ప్రయత్నిస్తుండగా జిల్లాస్థాయి నామినేటెడ్ పోస్టుల కోసం నియోజక వర్గాల నుంచి సీనియర్ నాయకులు ప్రయత్నాలు చేస్తున్నారు. ఆశావాహులు ఎమ్మెల్యేల చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ పదవుల కోసం ప్రయత్నాలు సాగిస్తున్నారు.

తలలు పట్టుకుంటున్న ఎమ్మెల్యేలు

నామినేటెడ్ పదవులను ఆశిస్తున్న వారు అధిక సంఖ్యలో ఉండడంతో ఎమ్మెల్యేలు తలలు పట్టుకుంటున్నారు. నియోజకవర్గానికి మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఒక్కటే ఉండడం, ఆశావాహులు పదుల సంఖ్యలో ఉండడంతో ఎవరికి పదవి ఇస్తే ఏం జరుగుతుందోననే డైలమాలో పడుతున్నారు. నామినేటెడ్ పదవి కోసం మండలంతోపాటు పట్టణాల్లో సైతం ఆశావాహులు ఎమ్మెల్యేలను కలుస్తుండడంతో చేసేది లేక చూద్దామంటూ పేర్కొంటున్నారు. నామినేటెడ్ పదవులు భర్తీ కానుండడంతో ఎవరికి ఏ పదవి దక్కుతుందోనని కింది స్థాయి నాయకుల్లో, కార్యకర్తల్లో చర్చలు జరుగుతోంది. చివరికి పదవులు ఎవరిని వరిస్తాయో వేచి చూడాల్సిందే.

మైనార్టీ గురుకులాల్లో ప్రవేశానికి దరఖాస్తుల స్వీకరణ

మంచిర్యాల కలెక్టరేట్, జనవరి 16 : మైనార్టీ గురుకులాల్లో 2024-25 విద్యాసంవత్సరానికి గాను గురుకుల పాఠశాలలు, కళాశాల్లో ప్రవేశానికి దరఖాస్తులు స్వీకరిస్తున్నామని జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని మంచిర్యాల, బెల్లంపల్లి(బాలికలు), చెన్నూరు (బాలురు)లలో 5వ తరగతిలో అడ్మిషన్‌లు, 6, 7, 8 తరగతుల్లో ఖాళీగా ఉన్న మైనార్టీ సీట్ల భర్తీ, ఇంటర్ మొదటి సంవత్సరంలో అడ్మిషన్‌ల కోసం ప్రవేశ పరీక్ష నిర్వహించి మెరిట్ ఆదారంగా అవకాశం కల్పిస్తామన్నారు. ఈ నెల 18 నుంచి ఫిబ్రవరి 6లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. వివరాలకు జిల్లామైనార్టీ సంక్షేమ శాఖ కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

కుల గణన అనంతరమే ఎన్నికలు నిర్వహించాలి

ఏసీసీ, జనవరి 16: రాష్ట్రంలో కుల గణన చేపట్టిన అనంతరమే గ్రామ పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించాలని బీసీ సంఘాల ఐక్యవేదిక నాయకులు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే బీసీ కుల గణన నిర్వహించి స్థానిక సంస్థల్లో రిజర్వేషన్‌ను 42 శాతానికి పెంచుతామని హామీ ఇచ్చిందన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలన్నారు. రిజర్వేషన్‌లు పెంచడంతో పాటు ఏబీసీడీ గ్రూపులుగా వర్గీకరించాలని ప్రభుత్వాన్ని కోరారు. జిల్లా అధ్యక్షుడు గుమ్ముల శ్రీనివాస్, నాయకులు శ్రీనివాస్, మహేందర్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి గ్రామ కమిటీ

జన్నారం, జనవరి 16: మండలంలోని రోటిగూడ గ్రామ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి కార్యవర్గాన్ని వ్యవస్థాపక అధ్యక్షుడు గోపాల్, గౌరవాధ్యక్షుడు నాగేష్‌ల ఆధ్వర్యంలో మంగళవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పాలాజీ శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా ఉప్పు రాజిరెడ్డి, వర్కింగ్‌ప్రెసిడెంట్‌గా ఉప్పు మల్లేశం, ప్రధాన కార్యదర్శిగా ఉప్పు తిరుపతి, కోశాధికారిగా లవన్ కుమార్, అకౌంటెంట్‌గా మల్లారెడ్డి, కార్యదర్శిగా గట్టయ్య, స్పీకర్‌గా సురేష్, అధికార ప్రతినిధిగా నీరటి మల్లేష్, మీడియా ప్రతినిధిగా శ్రీనివాస్, ప్రచార కార్యదర్శులుగా రాజేష్, రవి, సలహాదారులుగా రాజేందర్, రమేష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

కాసిపేట, జనవరి 16: దేవాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని సాలెగూడెంకు చెందిన కుడిమేత గంగు(52) సోమవారం అటవీ శివారు ప్రాంతంలో చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు దేవాపూర్ ఎస్‌ఐ ఆంజనేయులు తెలిపారు. గంగు కొంత కాలంగా ఏ పని చేయకుండ మద్యానికి బానిసై జులాయిగా తిరుగుతున్నాడు. పండగ పూట కూడా తాగడం ఏమిటని కుటుంబీకులు మందలించడంతో మనస్తాపానికి గురై సాలెగూడెం అటవీ శివారు ప్రాంతానికి వెళ్లి ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడన్నారు. మృతుడి భార్య సావిత్రిబాయి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు కొడుకులు ఉన్నారు.

మిత్రుడికి ఆర్థికసాయం

దండేపల్లి,జనవరి 16: రెబ్బనపల్లి గ్రామానికి చెందిన కుష్నపల్లి రమేష్ భార్య గంగజమున ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. ఉన్నత పాఠశాలలో 2000-2001 ఎస్ఎస్‌సీ బ్యాచ్ చెందిన మిత్రులు రమేష్‌కు అండగా నిలిచారు. రమేష్‌కు భార్య గంగజమున అనారోగ్యంతో హైదరా బాద్‌లో చికిత్స పొందుతుండగా రూ.20వేలు అందజేశారు. అలాగే చిన్నారి లాస్య పేరు మీద రూ. 21వేలను ఫిక్సిడ్ డిపాజిట్ చేయించారు. మిత్రులు నాగవర్మ, సుధాకర్, శ్రీనివాస్, మల్లేష్, రాజన్న, శ్రీనివాస్. రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీపీపీలో చోరీకి యత్నం

జైపూర్, జనవరి 16: జైపూర్‌లోని ఎస్టీపీపీలో చోరీకి యత్నం జరిగింది. పాత సైట్ కార్యాలయానికి, యాష్ పాండ్‌కు మధ్యలో ఇనుప సామగ్రితో ఉన్న ట్రాక్టర్‌ను ఆదివారం రాత్రి సిబ్బంది పట్టుకోగా అందులో ఇనుప పైపులకు సంబంధించిన ముక్కలను గుర్తించారు. ట్రాక్టర్ పట్టుకున్న ప్రాంతంలో జన సంచారం లేకపోవడం, రాత్రి అక్కడ శబ్దాలు రావడంతో సిబ్బంది అప్రమత్తం కావడంతో దొంగలు పరారైనట్లు తెలుస్తుంది. సామగ్రి తరలించేందుకు ఉపయోగించిన ట్రాక్టర్ పవర్‌మేక్ సంస్థకు చెందిన అద్దె ట్రాక్టర్ కాగా సుమారు 15 రోజులుగా మెయిన్ ప్లాంట్‌లో నిలిపి ఉన్నట్లు గుర్తించారు. సీసీ కెమెరాలను పరిశీలిస్తున్నట్లు సమాచారం.

మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలి

భీమారం, జనవరి 16: భీమారం బస్టాండ్‌లో ప్రజల సౌకర్యార్థం మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని లంబాడి హక్కుల పోరాట సమితి నాయకులు బానోత్ శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ బస్టాండ్‌లో మరుగుదొడ్లు లేక ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ముఖ్యంగా మహిళలు తీవ్ర ఇబ్బం దులు పడుతున్నారన్నారు. ఈ విషయం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లినా పట్టించుకోవడం లేదని పేర్కొన్నారు. వెంటనే బస్టాండ్‌లో మరుగుదొడ్లు ఏర్పాటు చేయాల న్నారు. అలాగే యువకులు క్రీడలు ఆడుకోవడానికి ఆట స్థలాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. నాయకులు రాజ్ కుమార్, రాజు, శంకర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సంక్రాంతి సంబరాలు

భీమారం, జనవరి 16 : భీమారం మండలంలో సోమవారం సంక్రాంతి పండగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. నూతన వస్త్రాలు ధరించి సమీప ఆలయాలకు వెళ్లి పూజలుచేశారు. ఉదయం మహిళలు ఇండ్ల ముందు ముగ్గులు వేసి గొబ్బెమ్మలు పెట్టారు. యువకులు, చిన్నారులు గాలి పటాలు ఎగురవేశారు. గ్రామాల్లో సందడి వాతావరణం నెలకొంది.

సీతారామయ్యకు టీబీజీకేఎస్ నాయకుల శుభాకాంక్షలు

మందమర్రిటౌన్, జనవరి 16: ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య జన్మదినం సందర్భంగా మంగళవారం టీబీజీకేఎస్ కేంద్ర కమిటీ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పుష్పగుచ్ఛం అందిం చి శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో సలేంద్ర సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అయోధ్య రాములోరి అక్షింతల శోభాయాత్ర

దండేపల్లి, జనవరి 16: అయోధ్య శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో అందజేసిన అయోధ్య రాములోరి అక్షింతలను మంగళవారం గూడెంలో శోభాయాత్ర నిర్వహించి ఇంటింటా అందజేశారు. హనుమాన్ దేవాలయంలో అక్షింతలకు పూజారి చిరంజీవి స్వామి పూజలు చేశారు. గ్రామంలో శోభాయాత్ర నిర్వహించగా మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. ఎంపీటీసీ మోహన్, స్థానికులు మధు, శ్రీనివాస్, తిరుపతి, గిరిధర్, మల్లేష్, వెంకటేష్, శ్రీధర్, రమేష్, గంగన్న, ప్రశాంత్, అంజన్న సతీష్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీరాముని పాదుకల ఊరేగింపు

మండల కేంద్రంలో రామాలయ కమిటీ ఆధ్వర్యంలో అయోధ్య రాముని పాదుకలకు మహిళలు, భక్తులు మంగళవారం స్వాగతం పలికారు. అయోధ్య నుంచి కొందరు భక్తులు శ్రీరాముని పాదుకలతో కొండగట్టు దేవస్థానం వరకు పాదయాత్రగా బయలుదేరారు. శ్రీరాముని పాదుకలను దర్శించుకునేందుకు మహిళలు మంగళహారతులతో వచ్చి ఊరు చివరి వరకు స్వాగతం పలికి అయోధ్య రాముని పాదుకలను దర్శించుకొన్నారు. రామాలయ కమిటీ నిర్వాహకులు, సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

కాసిపేట: కొండాపూర్‌యాపలో ఆంజనేయ ఆలయ కమిటీ సభ్యులు మంగళవారం రాముల వారి అక్షింతలను ఇంటింటికి పంపిణీ చేశారు. ఆటపాటలతో ఇంటింటికి తిరుగుతూ అక్షింతలు పంపిణీ చేశారు. అన్నదానం నిర్వహించారు.



గూడెంలో రాములోరి అక్షింతలతో భక్తుల శోభాయాత్ర

తాండూర్‌లో ముగ్గులు, కబడ్డీ పోటీలు



ముగ్గుల పోటీ విజేతకు టీవీ అందిస్తున్న పోటీల నిర్వాహకులు

తాండూర్, జనవరి 16: సంక్రాంతి పండగ పురస్కరించుకుని తాండూర్ యూత్ ఆధ్వర్యంలో సోమవారం జెడ్పీఎస్ఎస్ పాఠశాల ప్రాంగణంలో ముగ్గులు, కబడ్డీ పోటీలు నిర్వహించారు. ముగ్గుల పోటీల్లో మహిళలు, యువతులు పాల్గొన్నారు. ప్రథమ బహుమతి బోయిన సంధ్యకు ఎల్ఈడీ టీవీ, ద్వితీయ కొల్లూరి మౌనికకు మిక్సర్‌గ్రైండర్, తృతీయ ముడిమడుగుల శ్రావణికి హోంథియేటర్ బహుమ తులుగా అందించారు. కబడ్డీ పోటీల్లో గెలుపొందిన తంగల్లపల్లి టీంకు రూ.5 వేలు, ద్వితీయ తాండూ ర్ టీంకు రూ.3వేలు అందించారు. పోటీల నిర్వా హకులు పెద్దబోయిన శంకర్, రవి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎండీ ఈసా, ఎంపీటీసీ శంకర్, ఉప్పుట్ల సంతోష్, రఘు, క్రీడాకారులు, మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

చెన్నూరు: చెన్నూరు పట్టణం, మండలంలో సం క్రాంతి పండగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఉదయం మహిళలు ఇండ్ల ముందు అందమైన ముగ్గులు వేసి గొబ్బెమ్మలు పెట్టారు. పలువురు ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. ఇండ్లలో పిండి వంటలు చేసుకున్నారు. చిన్నా పెద్దా తేడా లేకుండా అందరు గాలి పటాలను ఎగుర వేస్తూ ఉత్సాహంగా గడిపారు.

కాలువలు ఇలా.. నీరందేది ఎలా?



నర్సింగాపూర్ కెనాల్‌లో పెరిగిన పిచ్చిమొక్కలు

హాజీపూర్, జనవరి 16: యాసంగిలో నీరందించేందుకు గూడెం ఎత్తిపోతల పథకం నుంచి నీటిని విడుదల చేశారు. అయితే కాలువల్లో పిచ్చిమొక్కలు నిండి ఉండడంతో ఆయకట్టుకు నీరందడం లేదు. కడెం నుంచి 42 డిస్ట్రిబ్యూటరీ ద్వారా హాజీపూర్ మండలంలోని బీ1, బీ2, బీ3 కాలువల ద్వారా మండలంలోని పంట పొలాలకు నీటిని విడుదల చేశారు. గూడెం లిఫ్ట్ ద్వారా నీటిని విడుదల చేస్తుండగా కాలువలు పిచ్చి మొక్కలతో నిండిపోవడం, కాలువలకు ఉన్న తూములు కూడా సరిగ్గా లేకపోవడంతో పంటలకు నీరందక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. గూడెం లిఫ్ట్ ద్వారా వచ్చే నీరు మండలంలోని చివరి ఆయకట్టు వరకు అందడం లేదు. కాలువ ముందు ఉన్న పొలాలకు తూములు తెరవడంతో చివరి ఆయకట్టు రైతుల పంటలకు నీరందడం లేదు. కాలువల ద్వారా వచ్చే నీటిని చెరువుల్లో నింపితే ఉపయోగకరంగా ఉంటుందని రైతులు పేర్కొంటున్నారు. మండలంలో సుమారు 8,600 ఎకరాల్లో వరిని సాగు చేశారు. యాసంగికి వచ్చే సరికి కాలువల ద్వారా నీరందకపోడంతో బావులు, బోర్లు ఉన్న రైతులు దాదాపు 4 వేల ఎకరాల్లో వరి సాగు చేస్తారు. కాలువలపై అధికారుల పర్యవేక్షణ కొరవడడంతో చివరి ఆయకట్టు వరకు నీరందడం లేదు. పద్దన్‌పల్లి లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తయితే మండలంలోని రైతులకు నీరు అందే అవకాశాలున్నాయి. అధికారులు స్పందించి కాలువల్లోని పిచ్చి మొక్కలను తొలగించి చివరి ఆయకట్టు వరకు నీరందేలా చూడాలని రైతులు కోరుతున్నారు.

నీరందక ఇబ్బందులు పడుతున్నాం

- బొలిశెట్టి తిరుపతి, నర్సింగాపూర్



గూడెం లిఫ్ట్ నుంచి కాలువల ద్వారా వచ్చే నీరు చివరి ఆయకట్టు వరకు అందడం లేదు. కాలువలో పిచ్చిమొక్కలు పెరగడంతో కాలువల్లో మట్టి కూరుకుపోవడంతో నీరు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. వర్షాకాలంలో నాలుగు ఎకరాల్లో వరి సాగు చేశాను. కాలువల ద్వారా నీరందకపోవడంతో ప్రస్తుతం బోరు బావి కింద ఎకరం మాత్రమే సాగు చేస్తున్నాను. అధికారులు కాలువలకు మరమ్మతు చేసి నీరు వచ్చేలా చూడాలి. పద్దన్‌పల్లి లిఫ్ట్ ఇరిగేషన్ పనులను త్వరగా పూర్తి చేస్తే రైతులకు మేలు జరుగుతుంది.

విద్యార్థికి ఆర్థిక సహాయం

బెజ్జూరు, జనవవి 16: బెజ్జూరు మండలం సులుగుపల్లి గ్రామానికి చెందిన విద్యార్థికి స్వేరో నాయకుడు సురేష్ ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థికి రూ25 వేల ఆర్థిక సహాయం అందజేశారు. గ్రామానికి చెందిన చెందిన బోర్కుట్ రామయ్య, మీరాబాయి దంపతుల కుమారుడు బోర్కుట్ అనీల్ ఎంబీబీఎస్‌లో సీటు సాధించాడు. కాగా వారిది నిరుపేద కుటుంబం కావడంతో ఆ కోర్సు చేయడానికి ఫీజు చెల్లించే ఆర్థిక స్థోమత లేక పోవడంతో ఎన్ఆర్ఐ జాడే చంద్రశేఖర్ సహకారంతో స్వేరో నాయకుడు డబ్బులు అందజేశాడు. కార్యక్రమంలో స్వేరో సభ్యులు గణపతి, లక్ష్మణ్, అంజయ్య, నవీన్, ముక్తేశ్వర్, అమర్‌దాస్, శ్రీనివాస్, జనార్ధన్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ పోటీలు ప్రారంభం

చింతలమానేపల్లి, జనవరి 16: మండలంలోని రవీంద్రనగర్-1 గ్రామంలో నేతాజీ క్రికెట్‌గ్రౌండ్‌లో దివంగత పాల్వాయి పురుషోత్తమరావు స్మారకార్థం క్రికెట్ పోటీలు ప్రారంభిం చారు. ఈ కార్యక్రమంలో పురుషోత్తమరావు సోదరుడు మాజీ జడ్పీటీసీ సుధాకర్‌రావు, ఎంపీపీ నానయ్యలు హాజరై మాట్లాడారు. పోటీలు నిర్వహించడం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువకుల ప్రతిభకు వెలికి తీసేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ రీనా మాధవ్, సుశీల్‌కుమార్, నాయకులు శ్రీశైలం, మల్లయ్య, శ్రీమన్నారాయణ, సుధాకర్, చందు పాల్గొన్నారు.

పోడు సాగుదారులకు పట్టాలు ఇవ్వాలి

రెబ్బెన, జనవరి 16: నంబాలగ్రామ పంచాయతీ పరిధిలోని 30 మంది లబ్ధిదారులకు పోడు పట్టాలివ్వాలని కోరుతూ మంగళవారం కలెక్టర్ హేమంత్ బోర్కడేకు సర్పంచ్ సోమశేఖర్ వినత పత్రం అందజేశారు. గతంలో కొంత మందికి ఇవ్వగా అర్హులైన 30 మంది ఉన్నప్పటికీ ఇవ్వలేదన్నారు. వీరికి వెంటనే పట్టాలిచ్చేట్టు చూడాలని కోరారు. కార్యక్రమంలో పాగిడా మున్నా, రైతులు పాల్గొన్నారు

క్రీడా సామగ్రి అందజేత

రెబ్బెన, జనవరి 16: నంబాల గ్రామ పంచాయతీలో సర్పంచ్ చెన్న సోమశేఖర్ ఆధ్వర్యంలో యువతకు క్రీడా సామగ్రి అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచి వెంకటి, వార్డు సభ్యులు సంజకుమార్ జైస్వాల్, యువ నాయకులు పాగిడి మున్నా, యువకులు పాల్గొన్నారు.

గిరిజనులకు దుప్పట్ల పంపిణీ

రెబ్బెన, జనవరి 16: గోలేటి గ్రామ పంచాయతీ పరిధిలోని కొలాంగూడ, పటేల్‌గూడలకు చెందిన ఆదివాసి గిరిజనులకు ఎస్సై చంద్రశేఖర్ ఆధ్వర్యంలో దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ పోలీసులు మీ కోసం కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్టు వివరించారు. ప్రజలకు ఎలాంటి సమస్యలున్నా పరిష్కరిస్తామని తెలిపారు.



దుప్పట్లను పంపిణీ చేస్తున్న ఎస్సై చంద్రశేఖర్

సమస్యల తిష్ట

- డ్రైనేజీలు లేక సీబాబు కాలనీవాసుల అవస్థలు
- మురుగునీటితో దుర్గంధం
- పట్టించుకోని అధికారులు
- చర్యలు తీసుకోవాలని స్థానికుల వినతి



డ్రైనేజీ లేక పోవడంతో నిలిచిన మురుగునీరు

కాగజ్‌నగర్, జనవరి 16: మండలంలోని భట్టుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని సీబాబు కాలనీలో సమస్యలు పేరుకుపోయాయి. ఈ కాలనీలో 60 కుటుంబాలు నివసిస్తున్నాయి. వీరంతా కూలీ పనులు చేసుకొని పొట్ట పోసుకుంటున్నారు. ఈ కాలనీకి సీసీ రోడ్డు లేదు. డ్రైనేజీలు లేవు. వర్షాకాలం వచ్చిదంటే కాగజ్‌నగర్ నుంచి వచ్చిన నీరంతా కూడా ఈ కాలనీలోనే నిలిచిపోతోంది. రోజుల తరబడి మురుగునీరు నిలిచి దుర్గంధం వెదజల్లుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. కాగజ్‌నగర్ మున్సిపాలిటీ సిబ్బందికి చెబుదామంటే ఇదీ మా పరిధి కాదు గ్రామ పంచాయతీ అధికారులకు చెప్పండని చెబుతున్నారని ఆవేదన చెందుతున్నారు. అలాగే గ్రామ పంచాయతీ వారికి చెప్పి చెప్పి విసిగెత్తి పోయారు. ఎన్నికల సమయం వచ్చిదంటే చాలు అన్ని పార్టీల నాయకులు ఈ కాలనీలోని ఓట్ల కోసం మకాం వేసి ఇది చేస్తాం, అది చేస్తామని చెబతారని, అనంతరం తమను పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. పొద్దాంతా కూలి పని చేసుకొని ఇంటికి వస్తే మురికి కాల్వల్లో నీరు అంతా ఇంటి ముందే నిలువడంతో భరించలేని కంపుతో ఇబ్బందులు పడుతున్నామని చెబుతున్నారు. దోమల బెడద అధికంగా ఉందని వాపోతున్నారు. తమకాలనీలో తరుచూ రోగాలా బారిన పడుతున్నామని తమ బాధలు దేవుడికే చెప్పుకొని కాలం వెళ్లదీస్తున్నామని కాలనీ వాసులు తెలిపారు. అభివృద్ధి పనులు చేస్తామని కేవలం ఇసుక, కంకర తెచ్చి పెట్టారని ఇంతవరకు ముందకు సాగడం లేదని చెబుతున్నారు.



సీసీ రోడ్డుకు నోచుకోని కాలనీ

దోమల మోతతో ఇబ్బందులు..



మురుగునీటి వల్ల కాలనీలో దోమలు వృద్ధి చెంది ఇబ్బందులు పడుతున్నాం. ఉదయం నుంచి సాయంత్రం వరకు కూలీ పనులు చేసుకొని ఇంటికొస్తారు. దోమల బెడద, కంపుతో కాలనీలో అనారోగ్యం సమస్యలు ఎక్కువగా ఉంటాయి. అధికారులు స్పందించి రోడ్లు, డ్రైనేజీలు నిర్మించాలి.

- వీరమ్మ, సీబాబుకాలనీ

పట్టణ సమీపంలో ఉన్నా..



కాగజ్‌నగర్‌కు ఆనుకొని సీబాబు కాలనీ ఉంటుంది. అయినా సమస్యలు అనేకంగా ఉంటున్నాయి. పట్టించుకోవాల్సిన అధికారులు ఇటువైపు చూడడం లేదు. చాలా దుర్భర పరిస్థితిలో కాలం వెళ్లదీస్తున్నాం. రోడ్డు లేదు. మురికి కాల్వలు లేవు. మురికి అంతా కూడా తమ ఇండ్ల ముందు వచ్చి చేరుతోంది.

- పుల్లయ్య, స్థానికుడు

బాధిత కుటుంబానికి పరామర్శ

బెజ్జూరు, జనవరి 16: మండలంలోని ఎల్కపల్లి గ్రామానికి చెందిన మాలి సంఘం అధ్యక్షుడు రామకృష్ణ తండ్రి పోచమేర ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా మంగళవారం బాధిత కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప పరామర్శించారు. ఆయన వెంట నాయకులు జగ్గాగౌడ్, బషరత్‌ఖాన్, సతీష్, జాహీద్ అలీ, మహేష్, సర్పంచ్ శేఖర్, రవి, శ్రీనివాస్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

పేకాటరాయుళ్లపై కేసు నమోదు

సిర్పూర్(టి), జనవరి 16: లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన 12 మంది పేకాటరాయుళ్లపై సోమవారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై దీకొండ రమేశ్ తెలిపారు. గ్రామంలో పేకాట ఆడుతున్నట్లు తమకు అందిన పక్కా సమాచారం మేరకు దాడి చేశామని చెప్పారు. పేకాడుతున్న వ్యక్తుల నుంచి రూ.17, 400 నగదును స్వాధీన పర్చుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

ఎల్లూరులో బోనాలు

పెంచికలపేట, జనవరి 16: మండలంలోని ఎల్లూరు గ్రామంలో గౌతమి చెరువు సమీపంలో గొంతెమ్మ బోనాలను సోమవారం ఘనంగా నిర్వహించారు. మహి ళలు బోనాలు వండుకుని తలపై ఎత్తుకుని శోభాయాత్రగా తరలి వచ్చారు. ఏటా జనవరిలో బోనాలను నిర్వహించడం అనవాయితీ అని గ్రామస్థులు తెలిపారు. గొంతెమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించి బోనాలు వండి నైవేద్యం సమర్పిస్తారు. ఈ సందర్భంగా లక్ష్మీదేవర, పంచపాండువుల జెండాలతో శోభాయాత్ర నిర్వహించారు.



బోనాలతో తరలివస్తున్న మహిళలు

కేంద్ర పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

కౌటాల, జనవరి 16: కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ నాయకులు అన్నారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యకమం లో మండల కో ఆర్డినేటర్ మృత్యుంజయ్, కవిరాజ్, వాసుపటేల్, మేనేజర్ నరసింహస్వామి, ఏఈవో ఘన్‌శ్యాం పాల్గొన్నారు.

36 మందికి కంటి ఆపరేషన్లు

కౌటాల, జనవరి 16: కౌటాల మండల కేంద్రంలోని జాన్సీ విజన్ కేర్ ఆసుపత్రిలో చింతలమానేపల్లి, బెజ్జూరు మండలాలకు చెందిన 36 మందికి మంగళవారం ఉచితంగా కంటి ఆపరేషన్లు నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ నారాయణ్‌సర్కార్, సీమ సర్కార్‌లు మాట్లాడుతూ జాన్సీ విజన్‌కేర్ ఆసుపత్రి జేఆర్ సర్కార్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచితంగా కంటి ఆపరేషన్లు నిర్వహించామని తెలిపారు.

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
మంచిర్యాల
జిల్లా వార్తలు
5
బుధవారం 17 జనవరి 2024



- మూడు నియోజకవర్గాల్లో పూర్తయిన సర్వే
- రూ. 148 కోట్ల అంచనాతో ప్రతిపాదనలు
- అనుమతుల కోసం గత సీఎం వద్దకు ఫైల్
- పనులు చేపట్టవద్దంటూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆదేశాలు

చెక్‌డ్యాంల నిర్మాణాలకు బ్రేక్



జైపూర్ మండలం రసూల్‌పల్లి వాగుపై నిర్మిస్తున్న చెక్ డ్యాం (ఫైల్)

మంచిర్యాల, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో చెక్‌డ్యాంల నిర్మాణాలకు బ్రేక్ పడింది. అడవులు, వర్ష పాతం, సాగు భూములు అధికంగా ఉన్నందున వాగులపై చెక్‌డ్యాంలు నిర్మించాలని ఇరిగేషన్‌శాఖ అధికారులు యోచించారు. వాగులపై చెక్ డ్యాంలు నిర్మించడం ద్వారా భూగర్భ జలాలను పెంచడంతోపాటు సాగు నీరు అందించాలని భావించారు. సర్వేలు కూడా పూర్తయి అంచనా వ్యయంతో 2021లో అప్పటి సీఎం కేసీఆర్ వద్దకు ప్రతిపాదనలు పంపారు. నిధులు మంజూరు చేయని కారణంగా పనులు కార్యరూపం దాల్చలేదు. చెక్‌డ్యాంల ప్రతిపాదనలను పరి శీలించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పనులను నిలిపివేయాలని సంబం ధిత అధికారులను ఆదేశించారు.

ఆగమేఘాల మీద ప్రతిపాదనలు...

అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు జిల్లాలో నిర్మాణం చేపట్టేందుకు చెక్ డ్యాంల సంఖ్య, అంచనా వ్యయం, తదితర పనులపై మైనర్ ఇరిగేషన్ అధికారులు ప్రాథమిక అంచనాలు రూపొందించారు. మంచిర్యాల, బెల్లంపల్లి నియోజక వర్గాల్లోని వివిధ వాగులపై చెక్ డ్యాంల నిర్మాణానికి అధికారులు సర్వే జరిపారు. చెన్నూరు నియోజకవర్గంలో ప్రస్తుతానికి చెక్‌డ్యాంల నిర్మాణం అవసరం లేదనే ఉద్దేశ్యంతో అధికారులు ప్రతిపాదనలు తయారు చేయలేదు. మిగతా రెండు నియోజక వర్గాలకు సంబంధించి కొత్తగా 25 చెక్‌డ్యాంల నిర్మాణంతోపాటు 16 పాత చెక్‌డ్యాంల మరమ్మతులకు అవసరమైన ప్రతిపాదనలను సిద్ధం చేసి ఫైలును ముఖ్యమంత్రి పేషీకి పంపించారు.

రూ.148 కోట్ల అంచనా వ్యయంతో...

మంచిర్యాల, బెల్లంపల్లి నియోజకవర్గాల్లో నాబార్డు నిధులు రూ.148 కోట్ల 96లక్షల 67వేలతో చెక్ డ్యాంలు నిర్మించేందుకు అధికారులు ప్రణాళికలు రూపొందించారు. ఆ మేరకు ప్రతిపాదనలను 2022 మార్చిలో ప్రభుత్వానికి అందజేశారు. మంచిర్యాల ఇరిగేషన్ సబ్ డివిజన్-1 పరిధిలో నియోజకవర్గంలో 5 చెక్ డ్యాంలు, హాజీపూర్ మండలం నాగారం వద్ద రాళ్లవాగుపై రూ. 2కోట్ల 61లక్షల 60వేలతో చెక్ డ్యాం, బుద్ధిపెల్లి పంచాయతీ పరిధిలోని కొండాపూర్ వాగుపై రూ.1కోటి 72 లక్షల 30 వేలు, జిల్లా కేంద్రంలోని రాళ్లవాగుపై రూ.3కోట్ల 56లక్షల, 60 వేలు, దండేపల్లి మండలం గుడిరేవులోని రాజా వాగుపై రూ.1కోటి 92 లక్షల 50వేలు, పెద్దయ్య వాగుపై రూ.2కోట్ల 27లక్షల 50వేలతో ప్రతి పాదనలు తయారు చేశారు.

బెల్లంపల్లి నియోజకవర్గంలోని కాసిపేట మండలం ముత్యంపల్లి వద్ద సల్పలవాగుపై రూ.2కోట్ల 70లక్షల 50వేలు, రేగులగూడెం వద్ద సల్పల వాగుపై రూ.3కోట్ల 15లక్షల, 88వేలు, యాపల్ (కోనూరు) వద్ద రాళ్లవాగుపై రూ.2కోట్ల 57లక్షల 38వేలు, గుండ్ల పహాడ్ వద్ద రాళ్లవాగుపై రూ.2కోట్ల 79లక్షల, 82వేలు, తాండూరు మండలం పోచంపల్లి వద్ద ఖజానాగండి వాగుపై రూ.2కోట్ల 93లక్షల, 78వేలు, భీమిని మండలం ఎర్రవాగుపై రూ.6కోట్ల 15లక్షల 40వేలు, బిట్టూరుపల్లి వాగుపై రూ.5కోట్ల 37లక్షల, 60వేలు, మల్లిడి వాగుపై రూ.6కోట్ల 58లక్షల 80వేలు, వెంకటా పూర్ వాగుపై రూ. 4కోట్ల 74లక్షల, 20వేలు, రాజారం వద్ద ఎర్రవాగుపై రూ.6కోట్ల 8లక్షల 20వేలు, తిమ్మాపూర్ వద్ద ఎర్ర వాగుపై రూ.7కోట్ల 87లక్షల 80వేలు, నెన్నెల మండలం మన్నెగూడెం వద్ద బుకాల్ వాగుపై రూ.5కోట్ల 77లక్షల 88వేలు, మైలారం బుగ్గవాగుపై రూ.9కోట్ల 55లక్షల, 41వేలు, జంగల్‌పేట్ వద్ద పెద్దవాగుపై రూ.7కోట్ల 78లక్షల 99వేలు, కన్నెపల్లి మండలం నల్ల వాగుపై రూ.6కోట్ల 30లక్షల, 40వేలు, మన్నెగూడెం సమీపంలోని నల్ల వాగుపై రూ.6కోట్ల 30లక్షల 70వేలు, బాబాపూర్ వద్ద ఎర్రవాగుపై రూ.10కోట్ల 27లక్షల 20వేలు, జంగంపల్లి వద్ద ఎర్ర వాగుపై రూ.9కోట్ల 64లక్షల, 90వేలు, లింగాల వద్ద ఎర్రవాగుపై రూ.22 కోట్ల 4లక్షల 68వేలు, దాంపూర్ వద్ద లింగాల వాగుపై రూ.8కోట్ల 16లక్షల 65వేలతో చెక్ డ్యాంల నిర్మాణానికి ప్రతిపాదనలు రూపొందించారు.

చెన్నూరు నియోజకవర్గంలో...

ఇరిగేషన్ చెన్నూరు డివిజన్ పరిధిలో కొత్తగా ప్రతిపాదనలు లేకపోయినా అంతకు ముందు ఏడాది రూ.26కోట్ల 63లక్షల 8వేల అంచనాతో 5 చెక్‌డ్యాంల నిర్మాణానికి పరిపాలన అనుమతులు లభిం చాయి. చెన్నూరు మండలంలోని కత్తెరసాల పంచాయతీ పరిధిలోని సుబ్బరాంపల్లి వాగుపై రూ.5కోట్ల 89లక్షల 30వేలు, జైపూర్ మండలం నర్వ వద్ద రసూల్‌పల్లి వాగుపై రూ.3కోట్ల 37లక్షల, 20వేలు, టేకుమట్ల వాగుపై రూ.3కోట్ల 6వేలు, నెన్నెల మండలం మన్నెగూడెం వద్ద పెద్దవాగుపై రూ.5 కోట్ల 4లక్షల 90వేలు, వేమనపల్లి మండలం బద్దంపల్లి వద్ద పెద్దవాగుపై రూ.9కోట్ల 26లక్షల 40వేలతో చెక్ డ్యాంల నిర్మాణానికి అనుమతులు వచ్చాయి. వీటిలో నెన్నెల, వేమనపల్లి మండలాలు మినహా మిగతా చోట్ల పనులు అభివృద్ధిలో ఉన్నాయి.

మరమ్మతులకు రూ.17కోట్లు

బెల్లంపల్లి నియోజకవర్గంలోని పలు చెక్ డ్యాంలకు మరమ్మతులు చేపట్టేందుకు రూ.17కోట్ల 89లక్షల 67వేలతో ప్రతిపాదనలు తయారు చేశారు. కాసిపేట మండలం కనికల్‌పూర్ ఊర చెరువు రూ.19లక్షల 67కోట్లు, ధర్మరావుపేట పెద్ద చెరువు రూ.11లక్షల 85వేలు, రొట్టెపల్లె నర్సింగ్ సాగర్ చెరువుకు రూ.27లక్షల 40వేలు, రాళ్లవాగుకు రూ.40 లక్షల 25వేలు, తాండూరు మండలం అచ్చులాపూర్ నల్లవాగు ప్రాజెక్టుకు రూ.24లక్షల 55వేలు, తాండూరులోని రంగ సముద్రం చెరువుకు రూ.50 లక్షలు, వెంకయ్యపల్లె ఊర చెరువుకు రూ.30లక్షల 40 వేలు, బోయపల్లిలోని గుమ్మాలకుంట రూ.27లక్షల 20వేలు, భీమిని మండలం రాంపూర్‌లోని ఎర్రవాగుకు రూ.3కోట్ల 22లక్షల 80వేలు, వెంకటాపూర్ వాగుకు రూ.4 కోట్ల 46లక్షల 40వేలు, భీమిని చెరువుకు రూ.3కోట్ల 74లక్షల 50వేలు, బెల్లంపల్లి మండలం లింగాపూర్ శంకర్ చెరువుకు రూ.2కోట్ల 69లక్షల 67వేలు, చాకిపల్లి కోరండ్ల వాగుకు రూ.20లక్షలు, కన్నాల ఎర్రకుంటకు రూ.60లక్షలు, దుగ్నేపల్లి బొక్క చెరువుకు రూ.30లక్షలు, బుదాకలాన్ జాతికుంటకు రూ.35 లక్షలు అంచనాతో ప్రతిపాదనలు సిద్ధం చేశారు. అయితే ప్రతిపాదనలను ముఖ్యమంత్రి కార్యాలయానికి పంపిన ప్పటికీ పరిపాలన అనుమ తులు లభించకపోవడంతో పనులు కార్యరూ పం దాల్చలేదు.

ఇదిలా ఉండగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడటంతో గత ప్రభుత్వ పథకాలకు సంబంధించిన పనులన్నింటికీ చెక్ పెడుతూ వస్తోంది. ఈ క్రమంలో చెక్‌డ్యాంల ప్రతిపాదనలను పరిశీలించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పనులను నిలిపివేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. దీంతో చెక్ డ్యాంల నిర్మాణానికి బ్రేకులు పడగా, అవసరం ఉన్న చోట నిర్మిస్తే ఉపయోగకరంగా ఉంటుందనే అభిప్రాయాలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి.

19న మండల సర్వసభ్య సమావేశం

కాసిపేట, జనవరి 16: ఈ నెల 19న మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహిస్తామని ఎంపీడీవో ఆలీం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు నిర్వహించే సమావేశానికి అధికా రులు, ప్రజాప్రతినిధులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

టీఎన్‌జీవో ఎన్నికలకు ఏర్పాట్లు

ఎన్నికల అధికారుల నియామకం

ఏసీసీ, జనవరి 16: తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ ఆర్గనైజేషన్ జిల్లాశాఖ పరిధిలోని ఆరు యూనిట్లకు ఎన్ని కల అధికారులను నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు గడియా రం శ్రీహరి ఉత్తర్వులు జారీ చేశారు. మంగళవారం టీఎన్‌జీవో భవన్‌లో నిర్వహించిన కార్యవర్గ సమావేశంలో చెన్నూరు యూనిట్‌కు పి.మల్లయ్య, లక్షెట్టిపేటకు సతీష్ కుమార్, బెల్లంపల్లికి శ్రీనివాస్, మందమర్రికి శ్రావణ్‌కు మార్, కన్నెపల్లికి శ్రీనివాస్, మంచిర్యాల యూనిట్‌కు మల్లయ్యలను ఎన్నికల అధికారులుగా నియమించారు. చెన్నూరు, లక్షెట్టిపేట, బెల్లంపల్లి యూనిట్‌లకు ఈ నెల 28న మందమర్రి, కన్నెపల్లి యూనిట్‌లకు 29న, మంచిర్యాల యూనిట్‌కు 30న ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతి ప్రాథమిక సభ్యుడు ఎన్నికల ముందు రోజు వరకు సభ్యత్వం పొందవచ్చన్నారు. ఆసక్తి గల సభ్యులు ఎన్నికల్లో పాల్గొనాలని కోరారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం, ఆరోగ్యం



మాట్లాడుతున్న డీసీపీ, బహుమతులు ప్రదానం చేస్తున్న డీసీపీ

మందమర్రి టౌన్, జనవరి 16: నిరంతరం విధి నిర్వహణలో మానసిక ఒత్తిడికి లోనయ్యే పోలీసులకు క్రీడలు అవసరమని, క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం, ఆరోగ్యం లభిస్తుందని డీసీపీ సుధీర్ రాంనాథ్ కేకన్ తెలిపారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని సోమవారం సింగరేణి పాఠశాల మైదానంలో జిల్లా సబ్ డివిజన్ పరిధిలో పోలీసు క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన పోలీసు టీములను ఉద్దేశించి మాట్లాడారు. సిబ్బందికి కొన్ని నేరాలు, ఇతర కేసులతో ఒత్తిడి ఉంటుందని, క్రీడల ద్వారా ప్రశాంతత ఉంటుందన్నారు. కొత్తగా ఉద్యోగంలో చేరే సిబ్బందికి క్రీడలపై నైపుణ్యం కలిగి ఉండాలని పేర్కొన్నారు. క్రీడల్లో రాణించి పతకాలు సాధించే సిబ్బందికి చేయూతనందిస్తానని తెలిపారు. బెల్లంపల్లి ఏసీపీ సదయ్య నేతృత్వంలో ఏర్పాట్లు బాగున్నాయన్నారు. బెల్లంపల్లి ఏసీపీ జట్టు, జైపూర్ ఏసీపీ మోహన్ జట్టు, మంచిర్యాల తిరుపతిరెడ్డి టీములు పాల్గొన్నాయి. మొదట మంచిర్యాల, జైపూర్ జట్టు తలపడగా మంచిర్యాల జట్టు విజయం సాధించింది. అనంతరం రెండో మ్యాచ్‌లో బెల్లంపల్లి ఏసీపీ, మంచిర్యాల డీసీపీ టీము తలపడగా డీసీపీ జట్టు విజయం సాధించింది. ఫైనల్‌లో మంచిర్యాల డీసీపీ జట్టు, ఏసీపీ జట్లు తలపడగా డీసీపీ జట్టు విజయం సాధించింది.

రెండు మ్యాచ్‌లో అద్భుత బ్యాటింగ్‌తో జట్టు విజయానికి దోహదపడి 123 పరుగులు చేసిన డీసీపీ సుధీర్ రాంనాథ్ కేకన్ మ్యాన్ ఆఫ్ ది సిరీస్ అవార్డు అందుకున్నారు. ఏసీపీలు డీసీపీకి అభినందనలు తెలిపారు. సీఐలు మహేందర్‌రెడ్డి, బన్సిలాల్, వాసుదేవరావు, విద్యాసాగర్, రమేష్ బాబు, సీఐ రాజు, సంజీవ్, కృష్ణ, ఎస్సైలు, ట్రాఫిక్ సీఐ నరేష్, సీసీఎస్ సీఐ దేవయ్య, పాల్గొన్నారు.

ఊరూరా సంక్రాంతి సంబరాలు

- రంగవల్లులతో కొత్తశోభ
- పతంగుల ఎగురవేత
- ఆలయాల్లో రద్దీ



బెల్లంపల్లిలో గాలిపటాలను కొంటున్న యువకులు

మందమర్రి టౌన్, జనవరి 16: సంక్రాంతి పండుగను సోమవారం ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఉదయమే వాకిళ్లలో అందమైన రంగులతో ముగ్గులు వేశారు. ముగ్గుల చుట్టు పండుగ ప్రాముఖ్యతను తెలిపే పతంగులు, వివిధ రకాల చిత్రాలు వేశారు. ముగ్గుల మధ్యలో గొబ్బెమ్మలను, రేగు పండ్లు, నవధాన్యాలు పోసి ప్రత్యేక పూజలు చేశారు. ఎటు చూసినా వాకిళ్లన్ని రంగులతో కొత్త శోభ అల్లుకున్నాయి. భక్తులు ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు.

మార్కెట్ సెంటర్లో గల ఆర్టీసీ బస్టాండ్‌లో పతంగుల పోటీలు నిర్వహించారు. పోటీల్లో పెద్ద సంఖ్యలో యువకులు పాల్గొన్నారు. ఎటు చూసినా మార్కెట్లో పతంగులు ఎగురుతున్న దృశ్యాలు కనిపించాయి. మార్కెట్లో పెద్ద ఎత్తున విక్రయాలు జరిగాయి. 50 నుంచి 100 రూపాయలకు పతంగులను విక్రయించారు. మార్కెట్ సెంటర్‌తోపాటు సింగరేణి పాఠశాల మైదానంలో కూడా నిర్వహించారు. చిన్నా పెద్ద తేడా లేకుండా పతంగులను ఎగురవేశారు.

బెల్లంపల్లి: పట్టణం, మండలంలో సంక్రాంతి పండగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. మహిళలు ఉదయం ఇండ్ల ముందు సంక్రాంతి ముగ్గులు వేసి పిండి వంటలు చేసుకున్నారు. ప్రజలు ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. చిన్నారుల నుంచి పెద్దల వరకు గాలి పటాలను ఎగురవేస్తూ సందడిగా గడిపారు. పండగ సందర్భంగా గాలి పటాల దుకాణాల వద్ద ప్రజలు పతంగులు, దారాలను కొనుగోలు చేశారు.

మంచిర్యాల కలెక్టరేట్: జిల్లా కేంద్రంలో సంక్రాంతి పండగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. మహిళలు, యువతులు ఉదయం ముగ్గులు వేసి గొబ్బెమ్మలు పెట్టి నవధాన్యాలు పోశారు. మహిళలు నోములు నోచుకుని వాయినాలు ఇచ్చుకున్నారు. పలు కాలనీల్లో గంగిరెద్దుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. విశ్వనాథ ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకుని పూజలు చేశారు. ఇండ్లలో పిండి వంటలు చేసుకున్నారు. చి న్నారులు, యువకులు గాలి పటాలను ఎగురవేస్తూ సందడి చేశారు.

5వ వార్డులో ముగ్గుల పోటీలు నిర్వహించారు. మహిళలు అందమైన ముగ్గులు వేసి అలరించారు. విజేతలకు టీపీసీసీ నాయకులు కొండా శేఖర్, చిప్పకుర్తి రాజులు బహుమతులు అందజేశారు. నాయకులు రమే ష్, సాంబయ్య, శివ, రామస్వామి, సందీప్, రవిప్రమోద్,మల్లేష్, కళ్యాణ్, లావణ్య,రాధిక తదితరులు పాల్గొన్నారు.

దండేపల్లి: తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని కారుకూరి ఫౌండేషన్ చైర్మన్ సురేందర్ అన్నారు. కొర్విచెల్మలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. మహిళలు, యువతులు రంగు రంగుల ముగ్గులు వేశారు. అనంతరం పోటీలో గెలుపొందిన వారికి బహుమతులతోపాటు నగదు, పాల్గొన్న అందరికి కన్సోలే షన్ బహుమతులు ప్రదానం చేశారు. ఉప సర్పంచు ముద్దసాని తిరుప తి, ట్రస్ట్ సభ్యులు, గ్రామస్థులు ముద్దసాని మౌళి, శంకరయ్య, తిరుపతి స్వామి, సురేష్, రవితేజ, కమలాకర్, కిషన్, లచ్చన్న, జనార్దన్‌రెడ్డి, మహిళలు పాల్గొన్నారు.

సంక్రాంతి పండుగ సందర్భంగా మహిళలు, యువతీలు, చిన్నారులు వారివారి ఇళ్ల ముందు ఉదయం నుంచే రంగురంగుల ముగ్గులు వేసి అందంగా ముస్తాబు చేశారు. అనంతరం ముగ్గుల్లో గొబ్బెమ్మలు తయారు చేసి ముగ్గుల మధ్య ఐదు రకాల ధాన్యాలు, పండ్లు అమర్చారు.



దండేపల్లిలో వాయినాలు ఇస్తున్న మహిళలు



కొర్విచెల్మలో ముగ్గుల పోటీలో పాల్గొన్న మహిళలు

మంగళవారం కనుమ పండుగ సందర్భంగా మహిళలు నోములు నోచుకొని వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు.

కాసిపేట: మండలంలో సంక్రాంతి పండగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఉదయం ఇండ్ల ముందు మహిళలు రంగు రంగుల ముగ్గులు వేశారు. కాలనీల్లో ముగ్గులతో కళకలలాడాయి. యువకులు, పిల్లలు గాలి పటాలు ఎగురవేస్తూ సందడి చేశారు.

కోటపల్లి: సంక్రాంతి పండగ వేడుకలను సోమ, మంగళవారాల్లో మండల ప్రజలు వైభవంగా నిర్వహించుకున్నారు. ఇంటి ముందు రంగవల్లులను తీర్చిదిద్దారు. ఇండ్లలో పిండి వంటలతో, ప్రత్యేక పూజలతో సందడి చేశారు. కనుమ రోజు మహిళలు వాయినాలు ఇచ్చి పుచ్చుకున్నారు. చిన్నారులు గాలి పటాలు ఎగురవేస్తూ కేరింతలు కొట్టారు. యువతులు రంగ వల్లులతో బిజీగా గడిపారు.

జన్నారం: సంక్రాంతి పండగను మండల ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. మహిళలు, యువతులు ఉదయం ఇండ్ల ముందు అందమైన ముగ్గులు వేశారు. ఇండ్లలో పిండి వంటలు, కొత్త అల్లుళ్లతో పండగను ఘనంగా జరుపుకున్నారు. చిన్నారులు, యువకులు గాలి పటాలను ఎగురవేశారు.

మందమర్రిరూరల్: సంక్రాంతి పండగ పురస్కరించుకొని మహిళలు ఇండ్ల ముందు రంగులతో అందమైన ముగ్గులు వేశారు. యువకులు, చిన్నారులు ఉత్సాహంగా గాలిపటాలను ఎగురవేశారు.

తొలిమెట్టు, ఉన్నతి కార్యక్రమాలను రద్దు చేయాలి

ఏసీసీ, జనవరి 16: తొలిమెట్టు, ఉన్నతి కార్యక్రమాలను రద్దు చేయాలని పీఆర్‌టీయూటీఎస్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ధరణికోట వేణుగోపాల్, సూరినేని గంగాధర్‌లు డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ తొలిమెట్టు, ఉన్నతి కార్యక్రమాలు ఉపాధ్యాయులను ఒత్తిడికి గురి చేస్తున్నాయని, వాటి రద్దుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఉపాధ్యాయులకు తరగతి గదిలో స్వేచ్ఛాయుత వాతావరణం కల్పించినప్పుడే పాఠ్యాంశాలపై శ్రద్ధ కనబర్చి విద్యార్థులకు సరైన బోధన అందించగలుగుతారన్నారు. విద్యార్థులు కనీస అభ్యర్థన స్థాయిలను పొందగలుగుతారన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి సమస్యలను పరిష్కరిస్తామని ఆశిస్తున్నామన్నారు. పాత పింఛన్ పునరుద్ధరణ, 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు 57/4, 57/5 మెమోలను అమలు చేస్తామని ప్రస్తుత డిప్యూటీ సీఎం భట్టి పాదయాత్ర సందర్భంగా హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఉపాధ్యాయులకు ఉమ్మడి సర్వీసు రూల్స్ అమలు చేయాలని, 317 జీవో బాధితులకు న్యాయం చేయాలని, పదోన్నతులు, బదిలీలు పూర్తి చేయాలన్నారు. మండలాల అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

తెలంగాణ సాధనకు కృషి చేసిన జైపాల్‌రెడ్డి



జైపాల్‌రెడ్డి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న వివేక్, వినోద్

మందమర్రి టౌన్, జనవరి 16: స్వరాష్ట్ర సాధన కోసం కృషి చేసిన త్యాగశీలి జైపాల్‌రెడ్డి అని చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి తెలిపారు. మంగళవారం జైపాల్‌రెడ్డి జయంతి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. హైదరాబాద్‌లోని ఆయన స్థూపం వద్ద పూల మాల వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ నీతి, నిజాయితీకి మారు పేరుగా నిలిచిన నాయకుడన్నారు. ప్రత్యేక రాష్ట్ర బిల్లు ప్రవేశపెట్టడానికి కృషి చేశారన్నారు. ఆయన కుమారుడు వంశీ వివేక్ పాల్గొన్నారు. బెల్లంపల్లి ఎమ్మెల్యే వినోద్ జయంతి వేడుకల్లో పాల్గొని నివాళులర్పించారు.

గురుకులాల్లో నాణ్యమైన విద్య



కరపత్రాలు విడుదల చేస్తున్న పేరెంట్స్ కమిటీ నాయకులు

మందమర్రిటౌన్, జనవరి 16: గురుకుల పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందని, పేద విద్యార్థులకు గురుకులాలు వరమని గురుకులాల పేరెంట్స్ అసోసియషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నరేష్ తెలిపారు. మంగళవారం సింగరేణి పాఠశాలలో నిర్వహించిన పేరెంట్స్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ విద్యా సంవత్సరానికి సంబంధించి 5వ తరగతిలో ప్రవేశానికి ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసిందని, విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. పేద విద్యార్థుల ఉన్నతికి గురుకులాలు ఎంతో కృషి చేస్తాయన్నారు. అనంతరం గురుకులాల కరపత్రాలను విడుదల చేశారు. గోపిక, నిరోష, రాజనర్సుసంతోష్, రాజలింగు, పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప ఆలయంలో పూజలు

శ్రీరాంపూర్, జనవరి 16: శ్రీరాంపూర్ కాలనీలోని అయ్యప్ప సన్నిధానంలో అయ్యప్ప భక్తులు మకరవిళక్కు పూజలు, సంక్రాంతి వేడుకలు నిర్వహిచారు. శబరిమలై వెళ్లి స్వామివారిని దర్శించుకొని వచ్చిన భక్తులు మంగళవారం దీక్షలు విరమించారు. బొడ్డు లక్ష్మణ్, వంగ శివకుమార్, సురేందర్, రాజు, మధు, లోహిత్, తదితరులు పాల్గొన్నారు.

కోదండరాంకు విద్యాశాఖ మంత్రి పదవి ఇవ్వాలి

మంచిర్యాల కలెక్టరేట్, జనవరి 16: తెలంగాణ జేఏసీ చైర్మన్, ప్రొఫెసర్ కోదండరాంకు విద్యాశాఖ మంత్రి పదవి ఇవ్వాలని విద్యార్థి సంఘాల జేఏసీ నాయకులు కోరారు. మంగళవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించి సకల జనుల సబ్బండ వర్గాలను ఏకం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడంలో కోదండరాం ముఖ్య పాత్ర పోషించారన్నారు. ప్రభుత్వం కోదండరాంకు మంత్రి పదవి ఇవ్వాలని కోరారు. నాయకులు ప్రవీణ్‌కుమార్, శ్రీనివాస్, గోపాల్, సల్మాన్, క్రాంతికుమార్, నితీష్, అభిరామ్, అఖిల్, శేఖర్, నరేష్, మురారి, తరుణ్ తదితరులు పాల్గొన్నారు

క్రీడలతో స్నేహభావం పెంపొందుతుంది



విజేత జట్టుతో ఎస్సై శ్యామ్ పటేల్

నెన్నెల, జనవరి 16: క్రీడలతో మానసిక ఉల్లాసంతోపాటు స్నేహభావం పెంపొందుతుందని ఎస్సై శ్యామ్‌పటేల్ అన్నారు. కోనంపేటలో కంకనాల వెంకన్న స్మారకార్థం మూడు రోజులు నిర్వహించిన మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ మంగళవారం ముగిసింది. ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన చిత్తాపూర్, జోగాపూర్ జట్లకు ఎస్సై బహుమతులు అందజేసి మాట్లాడారు. పల్లె క్రీడాకారుల ప్రతిభ చాటేందుకు ఇలాంటి టోర్నమెంట్లు దోహదపడతాయన్నారు. జయాపజయాలను క్రీడాస్ఫూర్తితో స్వీకరించాలన్నారు. మారుమూల గ్రామంలో టోర్నమెంట్ నిర్వహించిన యువకులను అభినందించారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభ గల క్రీడాకారులను గుర్తించి వారికి పోలీస్‌శాఖ తరఫున పోత్సాహం అందజేస్తామన్నారు. నాయకులు న్యాతరి స్వామి, తోడె బాపురెడ్డి, ప్రతాప్‌రెడ్డి, మొండన్న, రాంటెంకి శ్రీనివాస్, రాఘవేంద్ర, సంతోష్ తదితరుల పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నీ విజేత గోండుగూడెం జట్టు



విజేత జట్టుకు బహుమతి అందిస్తున్న నిర్వాహకులు

తాండూర్, జనవరి 16: బోయపల్లిలో నిర్వహించిన మాసాడి విష్ణువర్ధన్ స్మారక క్రికెట్ టోర్నమెంట్ విజేతగా గోండుగూడెం జట్టు నిలిచింది. మొత్తం 22 జట్లు పాల్గొనగా గోండుగూడెం, బోయపల్లి జట్ల మధ్య సోమవారం ఫైనల్ మ్యాచ్ జరగగా గోండుగూడెం జట్టు విజేతగా నిలిచింది. విజేత, రన్నర్ జట్లకు నిర్వాహ కులు ఎంపీటీసీ మాసాడి శ్రీదేవిశ్రీరాములు బహుమతులను అందజేశారు. రౌతు వెంకటేశం, మాసాడి తిరుపతి, భీమయ్య, సత్యనారాయణ, గ్రామస్తులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

ముగిసిన మండల స్థాయి క్రికెట్ పోటీలు

దండేపల్లి,జనవరి 16 : క్రీడలతో సోదరభావం పెంపొందుతుందని కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కంది సతీష్ అన్నారు. తాళ్లపేట గ్రామానికి చెందిన సందెల శేషాంక్ మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలస్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహించారు. 8జట్లు పాల్గొనగా విజేతగా రాంపూర్ జట్టు, రన్నర్‌గా లింగాపూర్ జట్టు గెలుపొందాయి. మాజీ సర్పంచులు కాంతరావు, లింగారావు, టోర్నమెంట్ నిర్వాహకులు సందెల వంశీ, స్థానికులు సల్లు, శ్రీధర్, గంగన్న పాల్గొన్నారు.